తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 21 ఫిబ్రవరి 2026
పేజీలు : 8



# ఉసురు తీస్తున్న.. రహదారి!

## పాములపాడు టూ మాడుగులపల్లి చావుకు చేరువలో వేలాది ప్రాణాలు



○ఐదు గ్రామాల ప్రజల ఆవేదన పట్టించుకోని అధికారులు
○మొద్దునిద్రలో పాలకులు
○పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగమోత్కూర్ ప్రజల శాపం అధికారులకేనా





**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 జనంసాక్షి:** పదుల సంఖ్యలో గ్రామాలు వేల సంఖ్యలో ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారి అది కానీ నేడు ఆ రోడ్డు చూస్తే యుద్ధ భూమిని తలపిస్తోంది పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగమోత్కూర్ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా సగంలోనే వదిలేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం దానిని పర్యవేక్షించని అధికారుల బాధ్యతారాహిత్యంపై ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు.

**ప్రతిరోజూ నరకయాతన గమనించని అధికారుల కళ్లు**

ఈ ఐదు గ్రామాల ప్రజలకు ప్రతి అవసరానికి మాడుగులపల్లి మండల కేంద్రమే ఆధారం విద్యార్థులు, ఉద్యోగుల అవస్థలు ప్రతిరోజు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు ఈ గుంతల రోడ్డుపై పడిగాయపడుతున్నారు కంకర తేలి దుమ్ము లేస్తుండటంతో కళ్లు కనబడక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర చికిత్స అసాధ్యం ఈ గ్రామాల్లో ఎవరికైనా ఆరోగ్యం క్షీణించినా లేదా గర్భిణీలకు డెలివరీ టైం అయినా మండల కేంద్రానికి చేరుకునేలోపు ఆ రోడ్డుపై పడే కుదుపులకు ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది.

**కాంట్రాక్టర్ ధనదాహం అధికారుల మౌనం**

సంవత్సరాలు గడుస్తున్నా పనులు ఎందుకు పూర్తి కావడం లేదు కాంట్రాక్టర్ కు నిధులు అందలేదా లేక అధికారుల మద్దతుతోనే పనులు ఆపేశారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఐదు గ్రామాల ప్రజలు నిత్యం ఈ నరకాన్ని చూస్తున్నా, ఏసీ గదుల్లో కూర్చునే అధికారులకు ఈ గుంతలు, ఈ దుమ్ము కనిపించడం లేదా అంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రోడ్డు వేయరా మమ్మల్ని చంపేస్తారా మా ఓట్లతో గెలిచిన నాయకులు, మా పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు మమ్మల్ని ఇంతలా వేధిస్తారా అని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగమోత్కూర్ వాసులు నిలదీస్తున్నారు వెంటనే ఈ రహదారి పనులు పూర్తి చేయకపోతే, ఐదు గ్రామాల ప్రజలంతా ఏకమై మాడుగులపల్లి మండల కేంద్రంలో భారీ ఎత్తున రాస్తారోకో చేస్తామని, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుని రోడ్డు పనులు పూర్తి చేస్తారో లేక మరో పెద్ద ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారో వేచి చూడాలి.



## బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలి

○తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ఆవిష్కరణ ○అందరి అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి బాపూజీ.. ○కొద్దిరోజుల్లో విజయం రాదు.. ఓపికతోనే విజయని నమ్మిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ..
○బాలు నాయక్ ఎమ్మెల్యే,దేవరకొండ

**దేవరకొండ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన ప్రజాస్వామిక స్ఫూర్తి, చేసిన త్యాగం మరువలేనిదని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని మాల్ గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నల్గొండ

మిగతా 2లో

## యువత చదువుకు ప్రాధాన్యత నివ్వాలి

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**బోయి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు**



**టేకులపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** యువత చదువుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఇల్లందు మండలం బోయి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఈ వేడుకలకు కలెక్టర్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంతో హాజరయ్యారు తండా వాసులు జిల్లా కలెక్టర్ ను సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ

మిగతా 2లో

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆంధ్రాలోని గుంటూరులో జరిగిన రోడ్డు ప్రమాదం లో బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన బీటెక్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని సారపాకకు చెందిన చిట్టి పుల్లారెడ్డి, సరిత దంపతుల కుమారుడు నాగ వెంకటరెడ్డి(20) ఉన్నత చదువుల నిమిత్తం గుంటూరు వెళ్లాడు. అయితే గురువారం సాయంత్రం తన స్నేహితుడు విజయవాడలోని తన ఇంటికి వెళ్లామని అనడంతో గుంటూరు హైవేలో ద్విచక్రవాహనంపై తన స్నేహితుడితో

మిగతా 2లో



# యువత స్వశక్తితో ఎదగాలి

## డీఎం స్వీట్స్ అండ్ బేకరీ షాప్ ప్రారంభం

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సమీపంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన డిఎం స్వీట్స్,బేకరీ షాపును నిర్వాహకులు పిట్ట గణేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు. వినియోగదారుల కోసం నాణ్యత, స్వచ్ఛత, రుచికరమైన బేకరీ ఐటమ్స్ ఉంటాయని తెలిపారు. కేకులు, ఐస్ క్రీమ్స్, పుట్టినరోజు సందర్భంగా సెలబ్రేషన్స్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నామ సైదులు, శిరీష, పిట్ట శ్యాంసుందర్ రెడ్డి, స్వాతి, వేదిరే అనిల్ రెడ్డి, సృజన, సందీప్ రెడ్డి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## బాబా మందిరంలో భక్తులకు మహా అన్నదానం

**సాయి బాబా మందిరం ఘనంగా 30వ.వార్షికోత్సవం**



**కామేపల్లి,ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** మండల కేంద్రమైన కామేపల్లిలో షిరిడి సాయి బాబా 30వ మందిర వార్షికోత్సవం శుక్రవారం నాడు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ నిర్వాణకులు సభ్యులు అందరూ కలిసి మెలిసి రంగ రంగ వైభవంగా కనుల పండుగగా ఈ వార్షికోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా బాబాకు ఉదయాన్నే పంచామృత విశేషాలు విశేష పూజలు అలంకరణ అనంతరం భక్తులు స్వయంగా దర్శనం చేసుకునీ వారి మొక్కులు చెల్లించారు అనంతరం ఆలయ కమిటీ నేతృత్వంలో సుమారు 1000 మంది భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున రావు నిర్వాహకులు అయ్యప్ప స్వామిభక్తుడు పుల్లయ్య గురు స్వామి.కోటగిరి రాము.తేరాల నారాయణరావు మురళి గ్రామ సర్పంచి అజ్మీర బుల్లి హరినాయక్ ఉపసర్పంచి నాగమణి రాందాస్ నాయక్ హనుమంతరావు శ్రీను నాయక్ మేదర శ్రీనివాస్ గోనెగండ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

కలిసి వెళుతూ ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఇద్దరూ కిందపడటంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న కంటైనర్ లారీ నాగవెంకటరెడ్డి తలపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలై దుర్మరణం పాలవ్వగా.. అతని స్నేహితుడికి కూడా తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుడు నాగ వెంకటరెడ్డి పదవతరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఎంసెట్లోనూ 10వేల ర్యాంకుతో గుంటూరులోని ఓ కళాశాలలో బీటెక్ విద్య కోసం ప్రభుత్వ కోటాలో సీటు సంపాదించాడు. నాగ వెంకటరెడ్డి తండ్రి పుల్లారెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. చెట్టంత కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో సారపాకలో ఆయన నివాసం వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం నాగవెంకటరెడ్డి మృతదేహాన్ని తీసుకురావడంతో విగతజీవులుగా మారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తన స్నేహితుడిని చూసేందుకు మిత్రులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తల్లిదండ్రుల రోధన మిన్నంటడంతో అక్కడున్న ప్రతిఒక్కరినీ కంటతడి పెట్టించింది.

## యువత చదువుకు ప్రాధాన్యత నివ్వాలి

నృత్యాలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ కార్యక్రమంనిర్వహించబడగా, అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.మారుమూలప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయ మని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు. తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా. ఐన్నీ, డా. సునీంద్ర, డా. రామ్ నివాస్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్న కైలాష్ నేతతో కలిసి ఆవిష్కరించి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కృషిని ఎమ్మెల్యే స్మరించుకున్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన కృషిని ఆదర్శంగా చేసుకుని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. అనంతరం కుర్మెడ్ బీ రోడ్డు మార్కండేయ కాలనీ నిర్వహించిన గణపతి శివ పార్వతుల ఆంజనేయ స్వామి నవగ్రహ దేవాలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు,మండల ముఖ్య నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను తక్షణమే తొలగించాలి

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల (జనంసాక్షి) న్యూస్:** యూరియా యాప్ ను తొలగించి రైతుల ఇబ్బందులను తీర్చాలి అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షుడు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిఏసిఎస్ కేంద్రాల అధికారులు సమయం కేటాయించి బుకింగ్ చేస్తున్నారని, ఆ సమయంలో ఓటిపిలు పంపి సబ్మిట్ చేసే సమయానికి నిల్వలు సున్నా చూపుతున్నాయని సెకన్ల సమయంలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయని నేరేడుచర్ల ప్రాంతంలో ఉన్న రైతులకు 75 కిలోమీటర్ల దూరంలో ఉన్న తొండా తిరుమలగిరిలో యూరియా అలాట్ చేస్తున్నారని, రైతులు సెల్ ఫోన్లు పట్టుకొని యాప్ అర్థం కాక దిక్కులు చూస్తున్నారని అసలు ఈ యాప్ పెట్టిన వాడిని ఏం చేయాలో అర్థం కావట్లేదు అని వారు అన్నారు. గత ఖరీఫ్ లో కూడా యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడ్డారని ఇప్పుడు యాప్ పెడితే ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తే రబీ సీజన్లో కూడా రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని నిమిషాల్లోనే యూరియా అయిపోతుందని దిక్కు తోచని రైతులు ధర్నాలకు రాస్తారోకోలకు దిగుతున్నారని నిరక్షరాస్యులయిన రైతులు యాప్ విధానాన్ని అర్థం చేసుకోలేక కష్టాలు పడుతున్నారని అందువల్ల రైతులకు సరిపడా యూరియాను పిఏసిఎస్ కేంద్రాల్లో రైతాంగానికి అందుబాటులో ఉంచి వారి ఇబ్బందులు తొలగించాలని వారు సూచించారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభం

## ఈనెల 26 నుండి 29 వరకు జరుగుతుంది: గోడ పత్రిక ఆవిష్కరించిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి,ఫిబ్రవరి 20 (జనంసాక్షి):-** కామేపల్లి మండలం పరిధిలోని కొమ్మినేపల్లి - పండితాపురం గ్రామంలో వెలసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం(తాళ్ల తిరునాళ్ల) కొమ్మినేపల్లి పండితాపురం భక్త జన బృందం వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ.తారీకు గురువారం నుండి 1/3/2026 ఆదివారం వరకు జరుగుతుందని, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన వలసిందిగా. కామేపల్లి మండల మాజీ జడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము వద్ద గురువారం నాడు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జునరావు, మద్దినేని రమేష్ బాబు,ధనియాకుల మాధవరావులతో కళ్యాణ మహోత్సవ గోడపత్రికను మల్లి బాబు యాదవ్ లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కొమ్మినేపల్లి పండితాపురం గ్రామంలో దాదాపు 200ల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రతిష్టించడం జరిగిందని,ఆ నాటినుండి ప్రతి ఏదాది మహాశివరాత్రి పురస్కరించుకొని తదనంతరం తొమ్మిదో రోజు నుండి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని,ఈ సందర్భంగా తాళ్ల తిరునాళ్ల( జాతర) నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ఖమ్మం వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని, తెలిపారు.శ్రీ రామలింగేశ్వర స్వామిని తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా జరిగితీరుతుందని బత్తుల విశ్వాసంగా పేర్కొనటం జరుగుతుందని, వారు అన్నారు కావున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు ధరావత్ లాలు,శీలం పుల్లయ్య తోటకూరి భద్రయ్య,వార్డ్ మెంబర్లు దొడ్డ పరమేష్,బానోతు రామచంద్రు,బానోతు స్వర్ణ గూగులోత్ భావసింగ్ గ్రామ నాయకులు పాటిబండ్ల ప్రసాదు ఉప్పుగుండ్ల వీరభద్రం దిండిగల శబరినాథ్, దొడ్డ నాగేశ్వరరావు, బండి ఎల్లయ్య జన్నారపు లింగయ్య బత్తుల ఉపేందర్, దొడ్డ వేణు, అంబడిపూడి వెంకటయ్య పాటి బాబు కొమ్మిని వెంకన్న దొడ్డ మల్లేశం చల్లా వీరన్న బాదావత్ నాగరాజు బత్తుల వీరబాబు బేతి వెంకటేశ్వర్లు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ

# సద్వినియోగం చేసుకోండి

- గ్రంథాలయ భవన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు
- భద్రాచలం ఐటిడిఏ.పిఓ బి రాహుల్

**టేకులపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం ఆయన పర్యటనలో భాగంగా మండల కేంద్రమైన గ్రంథాలయ టేకులపల్లి శాఖను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, పాలకుడు ఆర్. నాగన్న, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా క్షేత్రంలోనే పాలన.. కార్యకర్తలే మా బలం!



- మంత్రి పొంగులేటి ఆశయాలకు అనుగుణంగా ఏదులాపురం అభివృద్ధి.
- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత కార్యాలయాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి
- అట్టహాసంగా ప్రారంభోత్సవం.. తరలివచ్చిన శ్రేణులు

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** అధికారం అంటే గద్దె మీద కూర్చోవడం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమించడం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయి గణేష్ నగర్ (రోడ్డు నంబర్ 8) లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

**మంత్రి సంకల్పానికి తోడుగా..**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "ఈ కార్యాలయం కేవలం నాలుగు గోడల మధ్య నడిచేది కాదు.. ఇది ప్రజల కష్టాలను పంచుకునే వేదిక కావాలి. చైర్‌పర్సన్ అనిత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సమస్యలను కూడా ఈ కార్యాలయం వేదికగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధిలో రాజీ పడం..**

మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవ.. కిడ్నీ బాధితుడికి రూ.9లక్షల ఎల్వోసీ

- పొన్నెకల్ గ్రామ శాఖ నాయకుల విన్నపంపై స్పందించిన మంత్రి
- తుంబూరు దయాకర్ రెడ్డి సమన్వయంతో త్వరితగతిన సాయం మంజూరు

**ఖమ్మం రూరల్,ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అత్యవసర వైద్య చికిత్స కోసం ఎదురుచూస్తున్న ఒక నిరుపేదకు ప్రభుత్వ ఎల్వోసీ మంజూరు చేయించి కొండంత భరోసా ఇచ్చారు.వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన కత్రం సిద్దు అనే వ్యక్తి రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సుమారు రూ. 9 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబం ఆవేదనలో మునిగిపోయింది. ఈ క్రమంలో పొన్నెకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బాధితుడి పరిస్థితిని గమనించి అండగా నిలిచారు.

**పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిన దయాకర్ రెడ్డి**

గ్రామ నాయకులు బాధితుడిని తీసుకుని ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్-చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలిశారు. దయాకర్ రెడ్డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని, ఆర్థిక ఇబ్బందులను వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వపరంగా ఎల్వోసీ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

**త్వరితగతిన 9 లక్షల ఎల్వోసీ మంజూరు**

మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో, యుద్ధ ప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 9 లక్షల ఎల్వోసీ మంజూరైంది. కష్టకాలంలో ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద మొత్తంలో సాయం అందేలా చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధితుడు సిద్దు, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రక్రియను పర్యవేక్షించిన తుంబూరు దయాకర్ రెడ్డికి, వెన్నంటి నిలిచిన పొన్నెకల్ గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మధిర, ఫిబ్రవరి 20 (జనవరిసాక్షి):** మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ ఆధ్వర్యంలో వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మధిర, నిదానపురం, రొంపిమల, సిద్ధినేని గూడెం, వంగవీడు, మధిర పట్టణాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ.8 లక్షల 49 వేల విలువైన చెక్కులు అందజేశారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందుబాటులో ఉంది అని. ఇప్పటికే మధిర నియోజకవర్గానికి 100ల కోట్ల రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు అందజేశామని, ఈ నిధులను వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తోమాటి నవీన్ రెడ్డి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంపల్లి చంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,మువ్వ వెంకయ్య బాబు, నిడమనూరి వంశీకృష్ణ పత్తిపరపు సంగయ్య డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్ మైలవరం చక్రి కోటా డేవిడ్ షేక్ బాషా, బహటం శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు కవుల మహాసభకు తుంగతుర్తి మండలం ఉపాధ్యాయులకు ఆహ్వానం







**తుంగతుర్తి ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించే ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు తుంగతుర్తి, నాగారం, మండలం ఉపాధ్యాయులకు ఆహ్వాన లేఖలు అందాయి, డా. పొట్లూరి హరికృష్ణ అధ్యక్షతన మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా, ఆంధ్ర రాష్ట్ర మంత్రులు అతిథులుగా జరిగే ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు తుంగతుర్తి మండలంలో పనిచేస్తున్న పసునూరు ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు, కవి డాక్టర్ ఎర్ర హరికిషన్ కు, వెలుగుపల్లి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, కవి శీల అవిలేను తో పాటు పర్సపెల్లి ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ బీల్ శశి ల కు మహాసభలో జరిగే కవి సమ్మేళనానికి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

# రిటైర్మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తూ మాజీ ఎస్సై మృతి

## ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీష్ రావు ఆరోపణ

**ఖమ్మం, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లాకు చెందిన విశ్రాంత ఏఆర్ ఎస్సై మైసయ్య రిటైర్మెంట్ బకాయిలు అందక ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందడం తీవ్ర విషాదానికి దారితీసింది. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన, మైసయ్య మరణానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.గత ఏడాది ఫిబ్రవరిలో రిటైర్ అయిన మైసయ్యకు సుమారు రూ.60 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ, ఏడాది గడిచినా చెల్లింపులు జరగలేదని తెలిపారు. బకాయిల కోసం ఎదురుచూస్తూనే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. భార్యాభర్తలిద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఆసుపత్రి ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. చివరకు తోటి విశ్రాంత పోలీసులు చందాలు వేసి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించాల్సి రావడం అమానవీయమని వ్యాఖ్యానించారు. విధుల్లో ఉన్న పోలీసుల పట్ల కూడా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని హరీష్ రావు విమర్శించారు. సరెండర్ లీవ్స్ బిల్లులు మంజూరు చేయకపోవడం వల్ల పోలీసులకు ఆర్థికంగా నష్టం కలుగుతోందన్నారు. 'ఆరోగ్య భద్రత' పథకం సక్రమంగా అమలు కాకపోవడంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందడంలో పోలీస్ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. గతంలోకి . చంద్రశేఖర్ రావు ప్రభుత్వం పోలీస్ కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించిందని గుర్తుచేశారు. అలాగే పోలీస్ స్టేషన్ల నిర్వహణకు ఇచ్చే నెలవారీ నిధులు నిలిపివేయడంతో అధికారులు స్వంత ఖర్చులతో స్టేషన్లను నడపాల్సిన దుస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. మృతి చెందిన ఎస్సై మైసయ్య కుటుంబానికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రత్యేక ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన భార్యకు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# పట్టణాన్ని ప్రగతి వైపు నడిపిస్తా చైర్మన్ సుజాత



**మధిర, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** ప్రజలకు కావాల్సిన వైద్యం, రహదారులు, విద్యుత్, మంచినీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి మధిర పట్టణాన్ని ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.గత రెండేళ్లగా అంబారుపేట ప్రజలు మంచినీళ్లు అందక ఇబ్బందులు పడుతున్నారని,దీనికి కారణం రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు మిషన్ భగీరథ పైప్ లైన్ కొట్టుకుపోయిందని అప్పటినుంచి అంబారుపేటకు మంచినీళ్ల రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంచినీటి సమస్యలను పరిష్కరించాలని 3వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన చైర్మన్ సుజాత,అంబారుపేటకి మంచినీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, మధిర పట్టణ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల మాయలో దమ్మపేట ప్రజలు



**లింకులు క్లిక్ చేసి లక్షలు కోల్పోయిన ప్రజలు**

**దమ్మపేటలో రూ.26 లక్షల ఇన్వెస్ట్మెంట్ మోసం**

**దమ్మపేట, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** దమ్మపేట మండలంలోని పాత చీపురుగూడెం, కొత్తూరు గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు సైబర్ నేరగాళ్ల మాయలో పడి సుమారు రూ.26 లక్షలు కోల్పోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్,లింకుల ద్వారా తక్కువ సమయంలో పెట్టుబడిపై పది రెట్లు లాభం వస్తుందని ఆశ చూపించారు.వారి మాటలు నమ్మిన బాధితులు వివిధ లింకుల ద్వారా డబ్బులు పెట్టుబడి పెట్టగా,మొత్తం రూ.26 లక్షలు మోసపోయారు.తర్వాత మోసపోయామని గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, సైబర్ క్రైమ్ పోర్టల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ పి.నాగరాజు,ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తెలియని లింకులు క్లిక్ చేయవద్దని,అధిక లాభాలు వస్తాయని చెప్పే పెట్టుబడులను నమ్మవద్దని సూచించారు.అలాగే తెలియని ఏపీకే ఫైళ్లు డౌన్లోడ్ చేయడం,తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు వస్తుందనే ఆశతో ఆస్తులు అమ్ముకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద కాల్స్,లింకులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కన్నుల పండుగగా శాంతి కల్యాణం మహోత్సవం

**భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి : చంద్రకాళి మాతాజీ**



**కామేపల్లి,ఫిబ్రవరి 20 (జనం సాక్షి):** కామేపల్లి మండల కేంద్రంలోని గురు మందిరంలో శుక్రవారం శాంతి కళ్యాణం మహోత్సవం అత్యంత వైభవంగా కనుల పండుగగా జరిగింది. గత ఏడురోజులుగా నిర్వహించిన శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి స్మృతి మందిర వార్షికోత్సవ ముగింపు సందర్భంగా జరిగిన సీతారాముల రాధాకృష్ణుల శాంతి కళ్యాణోత్సవాలు కాళీఅన ఆశ్రమ పీఠాధిపతులు యోగిని చంద్రకాళి ప్రసాద్ మాతాజీ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జీవన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు అధిగమించేందుకు గురుదేవ భక్తి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తద్వారా గమ్యాన్నితు చేరుకుంటామని అన్నారు అనేకమంది మహ నీయులు భక్తి ద్వారానే మోక్షం పొందగలిగారని వివరించారు అనంతరం భక్తులకు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ కోటగిరి రాము నెహ్రూ కేసగాని వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు మహంకాళి రామ నర్సయ్య సర్పంచ్ అజ్మీర హరి దమ్మాలపాటి శివాజీ భూక్యా శ్రీనివాస్ రాందాస్ నాయక్ బండి శ్రీనివాస్ నరసింహారావు హనుమంతరావు మనోజ్ కుమార్ నాగేష్ కృష్ణమూర్తి కేశవాణి నాగయ్య శివకృష్ణ బండి శ్రీనివాస్ అర్చకులు సాయి రామకృష్ణ బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కోరుకొండి మాజీ సర్పంచ్ జగన్నాథరావు మృతి

**పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, పలువురు ప్రముఖులు**







**కల్లూరు ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరు కొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మాదిరాజు జగన్నాథ రావు (94) అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు అన్నమరాజు తండ్రి జగన్నాథరావు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి జలగం ప్రసాదరావు శుక్రవారంతన అనుచరులతో కలిసి పెద్ద కోరు కొండిగ్రామానికి చేరుకొని జగన్నాథరావు భౌతికయాన్ని సందర్శించి పూలమాలు వేసిఘనంగానివాళులర్పించారు. కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు అన్నమరాజును కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు జగన్నాథ రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. 1966 నుండి 2019 మధ్యకాలంలో నాలుగు సార్లు జగన్నాథ రావు గ్రామసర్పంచుగా పని చేశారు. ఆది నుండి మాదిరాజు అన్నమరాజు కుటుంబం జలగం కుటుంబానికి అనుచరులుగా ఉన్నారు. జలగం వెంగళరావు, ప్రసాద్ రావు ,వెంకట్రావు, మిత్రులుగా కొనసాగారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి అనుచరులుగా ఉన్నారు .వారి జీవితాంతం ప్రజలకు అంకితమై ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొంది ప్రజల హృదయాలలో చిరకాలంగా నిలిచిన వ్యక్తి జగన్నాథ రావు అని పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన సేవలను స్మరించు కున్నారు. జగన్నాథ రావు పార్థివ దేహాన్ని సంద ర్శించి నివాళులు అర్పిం చిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, పసుమర్తి మోహన్రావు, కొండపల్లి శ్రీమన్నారాయణ, మచ్చ వెంకటేశ్వరరావు, మర్సకట్ల బాల సౌరి, వల్లభనేని భాస్కరరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ అవగాహన శిబిరం

**టేకులపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** లచ్చగూడెం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు పోస్టల్ డిపార్ట్మెంట్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వారు నాబార్డ్ అనుసంధానంతో ఫైనాన్షియల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ అవేర్నెస్ శిబిరానికి ముఖ్య అతిథులుగా పోస్టల్ సూపర్డెంట్ ఖమ్మం వీరభద్ర స్వామి, ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ రాజేష్, ఎల్లందు పోస్టల్ ఇన్స్పెక్టర్ చిన్న యాకయ్య, ఎం ఓ అబ్దుల్, శరత్ చంద్ర,పోస్టల్ సిబ్బంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో లచ్చగూడెం గ్రామ ఉపసర్పంచ్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో చిన్న మొత్తాల పొదుపు, తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా, రికరింగ్ డిపాజిట్ టర్మ్ డిపాజిట్ సుకన్య సమృద్ధి యోజన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ప్రమాద జీవిత బీమా మొదలగు పథకాల గురించి గ్రామ ప్రజలకు సువివరంగా తెలియపరిచినారు.

# సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి




**టేకులపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** 2004 నుండి అమలులో ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టిఎస్ సి పి ఎస్ ఈ యు ఉద్యోగ,ఉపాధ్యాయ టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎస్ విధానం రద్దు చేయాలని, డిఎ బకాయిలు ఏక మొత్తం గా చెల్లించాలని, ఇహెచ్ఎస్ విధానంలో, సిపిఎస్ఉద్యోగుల వాటా పై స్పష్టత కావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. సిపి ఎస్ ను రద్దు చేస్తామని, వరంగల్ సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని, లేనియెడల సిపిఎస్ ను రద్దు చేయకపోతే, భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసి ఉంటుందన్నారు.ఈ సమావేశం లో రమణ, నాగు నాయక్,హతీరామ్,జైల్సింగ్,బాలాజీ,రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పలువిద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ అంతరాయం

నేడు ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ వద్ద నూతన సబ్స్టేషన్కు సంబంధించిన అత్యవసర 33 కెవి విద్యుత్ లైన్ విస్తరణ పనులు నిమిత్తం ,పలు విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఏ ఈ. పిండి పోలు. బుజ్జి కన్నయ్య శుక్రవారం తెలిపారు. ఈ పనుల నిమిత్తం కోయగూడెం సబ్స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ,తాత్కాలికంగా విద్యుత్ సరఫరా, బొమ్మనపల్లి సబ్ స్టేషన్ కి సంబంధించిన 33 కెవి ఇంటర్ లింక్ లైన్స్ పనుల నిమిత్తం, విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.సంబంధిత ప్రాంతంలోని వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించగలరనికోరారు.



## ఫజల్ బక్ష్ ఆధ్వర్యంలో సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ,ఫిబ్రవరి 20(జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అశ్వరావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా సేవాదళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి చంద్రుగొండ పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్,ఎస్ కే ఇమ్రాన్ సారేపల్లి శేఖర్, బుంగ శ్రీనివాస్ రావు, చాపలమడుగు రాములు, చాపల మడుగు లక్ష్మణ్, వేముల కోటి,నున్న శ్రీనివాసరావు,కోండ్రు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బేతంచెర్ల నర్సవేణి



**చర్ల ఫిబ్రవరి 20(జనంసాక్షి):**
రఘు థియేటర్ రోడ్డు లోని పామేడ్ రామారావు సతీమణి బేతంచర్ల నర్సవేణి బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై ఈరోజు బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మరియుమానే రామకృష్ణ మరియు మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం నర్స వేణి మాట్లాడుతూ కేసీఆర్ గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ప్రతి గ్రామంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారంటే కెసిఆర్ వల్లే ప్రతి మండలానికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇచ్చారు చర్ల మండలంలో గ్రామ గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లను ఇచ్చిన ఘనత కెసిఆర్ కి దక్కుతుంది ఒకప్పుడు కరెంటు సరిగ్గా ఉండేది కాదు టిఆర్ఎస్ ప్రభుత్వం లో కరెంటు ఇచ్చి నిరూపించుకున్న వ్యక్తి ఒకే ఒక్కరు కెసిఆర్ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్న వారు చెప్పిన ఏ ఒక్క హామీని కూడా ఈరోజుకు అమలు చేయలేదని మళ్లీ కెసిఆర్ తో నే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని ప్రజలు బాగుపడతారని ఆమె అన్నారు అనంతరం ఉప్పరిగూడెం సర్పంచ్ గా గెలుపొందిన సోయం నాగలక్ష్మి ని శాలువా తో సన్మానినీచారు ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల చరిత్రలో మైలురాయిగా 'బీసీ సింహ గర్జన'

### పాలకుల గుండెల్లో వణుకు పుట్టాల్సిందే!

### బహుజన రాజ్యాధికారం' సాధించడమే బీసీవై పార్టీ లక్ష్యం

### బీసీవై పార్టీ పిఏసీ సభ్యులు తీగల అశోక్ కుమార్



**చండూరు, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న బీసీ సామాజిక వర్గాల ఆశలతో ఆడుకుంటున్న ప్రభుత్వాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని బీసీవై పార్టీ పిఏసీ సభ్యులు తీగల అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 22న నిర్వహించ తలపెట్టిన "బీసీ సింహ గర్జన" మహాసభ బీసీల ఐక్యతకు నిదర్శనంగా, చరిత్రలో నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ.. వారిని మరోసారి మోసగించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ రక్షణ చట్టం: బీసీల హక్కుల రక్షణ కోసం తక్షణమే చట్టాన్ని అమలు చేయాలి. రాజధాని ప్రాంతంలో బీసీల విద్య, వైద్య, ఉపాధి అవసరాల కోసం ప్రత్యేకంగా భూములు కేటాయించాలి. నామమాత్రంగా మారిన బీసీ కార్పొరేషన్లకు తక్షణమే భారీగా నిధులు కేటాయించాలి. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో (స్థానిక సంస్థలు, చట్టసభలు) బీసీలకు 44 శాతం కోటాను కల్పించాలి. పారదర్శకమైన అభివృద్ధి కోసం వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలి. ఈ మహాసభ కేవలం రాజకీయ నినాదం మాత్రమే కాదని, బీసీల సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని ఆయన వివరించారు. శ్రీ కృష్ణ జాంబవతి కళ్యాణ మహోత్సవం, బీసీ కుల దైవాల ఆరాధన, మరియు మహనీయులకు నివాళులు వంటి కార్యక్రమాలతో ఈ సభ వైభవంగా జరుగుతుంది. ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ నిర్వహించలేదు," అని ఆయన పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఐక్యతతో 'బహుజన రాజ్యాధికారం' సాధించడమే బీసీవై పార్టీ లక్ష్యమని అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 22 సభకు వస్తున్న స్పందన చూసి భయపడి, ప్రభుత్వం సభను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. బీసీ సోదరులు ఎవరూ ప్రభుత్వ మభ్యపెట్టే మాటలకు లొంగకూడదని, అప్రమత్తంగా ఉండి లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. పాలకుల దయాదాక్షిణ్యాల కోసం ఎదురు చూడకుండా, పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుందాం. మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ 'సింహ గర్జన'ను విజయవంతం చేద్దాం," అని తీగల అశోక్ కుమార్ కోరారు.

## అందుబాటులోకి నాణ్యమైన వైద్యం..

### వైద్య సేవలు పేదలకు అందాలి..

### శ్రీ లేఖ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**కోదాడ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):**
కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన శ్రీ లేఖ హాస్పిటల్‌ను శుక్రవారం కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు . ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీసా రోహిత్, క్రిటికల్ కేర్ మరియు ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఎంబిబిఎస్, డిజిఓ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు ఇరువురు యువ వైద్యులు కోదాడలో సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారింగుల అంజి,డాక్టర్ దశరథ,డాక్టర్లు రామారావు, అశోక్, గౌరీనాథ్, ప్రసాద్,కరుణశ్రీ, సురేష్, కొత్తమాసు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..



## ప్రధాన రహదారిపై గుంతలు

### పట్టించుకోని అధికారులు...





**చర్ల జనంసాక్షి:**
భద్రాచలం – వెంకటాపురం ప్రధాన రహదారిపై భారీగా గుంతలు ఏర్పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడుగుకో గుంత చొప్పున ఉండడంతో వాహనాలు గుంతల్లో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చర్లలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి వెంకటాపురం వెళ్లే మార్గంలో గాంధీ బొమ్మ సెంటర్ కు అతి సమీపంలోనే రహదారిపై కల్వర్ట్ దగ్గర రెండు చోట్ల భారీ గుంతలు ఏర్పడి ఏడాది కావస్తున్నప్పటికే ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. అలాగే మండలంలోని సీ కత్తిగూడెం, కొయ్యూరు, సుబ్బంపేట, రైసుపేట, రాళ్లగూడెం, గుంపెన్నగూడెం, కలివేరు, కుదునూరు దేవరపల్లి, గోగుబాక గ్రామాల్లోని ప్రధాన రహదారిపై ఏర్పాడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడాన్ని జనం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా రోడ్ల పరిస్థితి మారకపోవడంపై ప్రజలు ప్రభుత్వాలను తప్పుబడుతున్నారు. రహదార్ల సామర్థ్యానికి మించి ఇసుక లారీలు తిరుగుతుండడం వల్లనే రోడ్లు దెబ్బతిన్తున్నాయని, ఇసుక రవాణా వల్ల ప్రభుత్వానికి ఆదాయం సమాకూరుతున్నప్పటికి రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించక పోవడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో నలుగురు మంత్రులు ఉన్నప్పటికీ ఈ రోడ్డును పట్టించుకోకపోవడం ఈ ప్రాంత దురదృష్టంగా జనం భావిస్తున్నారు. సిపిఎం, సిపిఐ, బీఆర్ఎస్ తదితర రాజకీయ పార్టీలు ఏడాది కాలంగా పలుమార్లు ఆందోళనలు ధర్నాలు చేసినప్పటికిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదు. ఇక నుండి జరిగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించి బాధితులు ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రులు, అధికారులపై పోలీసు స్టేషన్లు, కోర్టులలో కేసులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇకనైనా ఇకనైనా ప్రభుత్వం, మంత్రులు, సంబంధిత శాఖ అధికారులు రోడ్ల దుస్థితిపై చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జనంసాక్షి

# జాతీయ రహదారిపై కాంక్రీటు కుప్పలు పోసి వదిలేసిన అధికారులు

**జాతీయ రహదారి పై ఇంత నిర్లక్ష్యమా**

**రోడ్డు భద్రతను గాలికి వదిలేసిన అధికారులు**

**మండిపడుతున్న వాహనచోదకులు**



**పెనుబల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
జాతీయ రహదారిపై ప్రమాదకరంగా సిమెంట్ కంకర కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం భద్రాచలం -విజయవాడ జాతీయ రహదారి బయ్యన్నగూడెం సమీపంలో ఏర్పడిన బారి గుంటలను పూడ్చటానికి సిమెంట్ కాంక్రీటు వేశారు.వాటరింగ్ చేసి రోలర్ తో తొక్కించి చదును చేయాల్సిఉండగా నిర్లక్ష్యంగా కుప్పలుగా వదిలేశారు. సాంకేతిక ప్రమాణాలు పాటించలేదు. ఈ సిమెంట్ కాంక్రీటు రహదారి పైన దిబ్బలుగా ఏర్పడి ప్రమాదకరంగా మారాయి.ఈ జాతీయ రహదారిపై వందలాది వాహనాలు అతివేగంగా ప్రయాణిస్తుంటాయి. వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలకు అకస్మాత్తుగా ఈ కాంక్రీట్ దిమ్మలు ఎదురైతే జరిగే ప్రమాదాలు ఎంత నష్టాన్ని కలిగిస్తాయి అనే విషయం అధికారులకు తెలియదా? ప్రజల ప్రాణాల పట్ల అధికారులకు పట్టదా? బాధ్యత గాలికి వదిలేసారా అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గౌరారం టోల్ గేట్ కు సుమారు పది కిలోమీటర్ల దూరంలో నడిరోడ్డుపై ఈ కాంక్రీట్ దిబ్బలు వచ్చిపోయే వాహనాలకు ప్రమాదకరంగా తయారయ్యాయి. సంబంధిత అధికారులు రోడ్డుపై ఏర్పడిన భారీ గుంటలను నామమాత్రంగా సిమెంట్ కాంక్రీటుతో కుప్పలుగా పోసి చేతులు దులుపుకోవడంతో వాహన చోదకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే రహదారిపై కుప్పెనకుంట గ్రామం వద్ద కూడా ఈ కుప్పలు దర్శనమిస్తున్నాయి.

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు సహకరించండి



**చంద్రుగొండ, ఫిబ్రవరి 20( జనంసాక్షి ):** చంద్రుగొండ గ్రామ పంచాయతీలో పలు వీధుల్లో సుమారు 50 స్తంభాలు, కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక చంద్రుగొండ పంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి చంద్రుగొండ మండల విద్యుత్ శాఖ ఏఈ ని కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు . చంద్రుగొండ పంచాయతీలో పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలు లైట్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందించారని త్వరలో విద్యుత్ స్తంభాలు లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు దీంతో చంద్రుగొండ పంచాయతీలో విద్యుత్తు కరెంటు స్తంభాల సమస్య తీరనున్నట్టు తెలిపారు. ఈ విషయంపై గతంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్ళామని ఆయన సానుకూలంగా స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు సూచనలు చేశారని ఆమె తెలిపారు.

## ఆరెకటిక సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలో ఆరెకటిక సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరుతూ సంఘ ప్రతినిధులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన పోచంపల్లి మున్సిపల్ పాలకవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను పూలమాల, శాలువాతో సత్కరించిన అనంతరం సంఘ అధ్యక్షులు డబ్బికార్ గణేష్ వినతిపత్రం అందజేశారు. సంఘ భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవ కుమార్, పార్టీ నాయకులు గునిగంటి రమేష్ గౌడ్, సంఘ గౌరవ అధ్యక్షులు డబ్బికార్ కిషన్, ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, గౌరవ లహాదారులు పలాంగ్ తోడ్ ప్రవీణ్ కుమార్, యాదిలాల్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహక ఆర్థిక సహాయం

**చంద్రుగొండ,ఫిబ్రవరి 20 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మెరుగైన ఫలితాలు సాధించే విద్యార్థులకు శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహంగా లక్షలాది రూపాయల బహుమతిని అందించనున్నట్లు స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి విద్యార్థులకు తెలియజేశారు. శుక్రవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ప్రథమ స్థానాన్ని పొందినట్లయితే 5 లక్షలు, ద్వితీయ స్థానం పొందిన వారికి 3 లక్షల రూపాయలు అందిస్తున్నామని అదేవిధంగా జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు నియోజకవర్గ స్థాయిలో లక్ష రూపాయలు మండల స్థాయిలో 10000 రూపాయలు అందిస్తున్నామని ఇవి వారి ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని దీని సార్థకం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి కొత్తగూడెం శ్రీ రామా లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ ఉపేందర్ యూనిట్ మేనేజర్లు నవీన్ పద్మాష్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేడు బొమ్మనపల్లి,కోయగూడెం సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ అంతరాయం



**టేకులపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** మండలంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ వద్ద నూతన సబ్ స్టేషన్‌కు సంబంధించిన అత్యవసర 33 కెవివిద్యుత్ లైన్ విస్తరణ పనులు నిమిత్తం బొమ్మనపల్లి, కోయగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో నేడు ( శనివారం)విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఏ ఈఈ పిండి పోలు బుజ్జి కన్నయ్య శుక్రవారం తెలిపారు. ఈ పనుల నిమిత్తం కోయగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు, తాత్కాలికం గా విద్యుత్ సరఫరా,బొమ్మనపల్లి సబ్ స్టేషన్ కి సంబంధించిన 33 కెవి ఇంటర్ లింక్ లైన్స్ పనుల నిమిత్తం, విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. సంబంధిత ప్రాంతంలోని వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించ గలరని కోరారు.



## టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని టీఎన్జీవో భవన్ నందు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆఫీసర్ (టీఎన్జీవోస్) యూనియన్ ఆర్ అండ్ బి ఉద్యోగుల ఫోరం 2026 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జైపాల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా.రమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, ఫోరం అధ్యక్షులు ఆర్ సూర్యనారాయణ, కార్యదర్శి జి నరసింహారావు, అసోసియేట్ , ఎం.డి . ఖాజా మియా, కోశాధికారి వి .ప్రకాష్, సిహెచ్ ఈశ్వర్, శ్రావణ్ కుమార్, నరసింహారావు, పెద్ద బోయిన నాగరాజు, షేక్. మహమూద్,శివ అరుణ్ కుమార్ ,శివకృష్ణ నాయక్, బి .రవీందర్, బి. కిషోర్ చంద్, పి. యుగంధర్, శ్వేత, శ్రీలత, కె.రామకృష్ణ, ప్రవీణ్ ,షేక్.రబ్బాని, కె.శ్రీను ,భాను, వంశీ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జరిగే కమ్యూనిస్టు శాతబ్ది సభను విజయవంతం చేయాలి

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20(జనం సాక్షి):**
కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫిబ్రవరి 27న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో సభ పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి నినాదంతో ముందుకు వచ్చిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా నిర్బంధాలు, దాడులు, అక్రమ కేసులను ఎదుర్కొంటూ ప్రజల హక్కుల కోసం పోరాడుతూనే ఉందన్నారు. దోపిడీ సమాజ నిర్మూలన, సమసమాజ స్థాపన కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు యాదవ్, పోతగల బాలయ్య, పాండు, మోజు తదితరులు పాల్గొన్నారు.

## గొరిల్లా సూట్ తో కోతులు పరార్



**నూతనకల్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** నూతనకల్ మండల కేంద్రం లో కోతుల బెడతో ఇబ్బంది పడుతున్న రైతులు, గ్రామ స్తులు. శుక్రవారం సర్పంచి మహేశ్వరం మల్లికార్జున్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది వినూతన పద్ధతిలో ఒక వ్యక్తికి గోరిల్లా సూట్ వేసి, సిబ్బంది ఆ వ్యక్తిని వెంబడిం చడం ద్వారా కోతులు మొత్తం పరార్ కావడం జరిగింది. దీనికి పలువురు అధికారులు తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్సై నాగరాజు, గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
సంతోషి మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార చేసిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా హారతి, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు నూక వెంకటేశం గుప్త,అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య,కమిటీ సభ్యులు దేవరశెట్టి సోమయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి, శివ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుండా వెంకన్న దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,48వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నాగారం గ్రామాన్ని పర్యటించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 20 (జనం సాక్షి )**
వలిగొండ మండలంలోని నాగారం గ్రామాన్ని ఎంపీడీవో జలేందర్ రెడ్డి, ఉదయం 9 గంటల నుండి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్శనలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ యం.డి. సాలేహ , గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామంలో మంజూరైన మొత్తం 25 ఇళ్లలో ఇంకా నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించాలని సూచించి, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న సుమారు 22 ఇళ్లను పరిశీలించారు. ఖర్చు రూ. 5 లక్షలు మించకుండా ప్రభుత్వం నిర్ణయించిన పరిమితిలోనే ఉండాలని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి ఎటువంటి అదనపు మొత్తాలు వసూలు చేయరాదని కఠినంగా హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఔషధాల నాణ్యతపై విచారించారు. తదుపరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి హాజరు రికార్డులను పరిశీలించి, కార్యక్రమం అమలు పురోగతిపై ఆరా తీశారు. అనంతరం నర్సరీ కేంద్రాన్ని సందర్శించి మొక్కల సంఖ్య, వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. మొక్కల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశించి, వారానికి ఒకసారి నివేదిక సమర్పించాలని సూచించారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ మరియు ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత గురించి విచారించారు. వారి ఆరోగ్య అవసరాల ప్రకారం వైద్యులు అందుబాటులో ఉంటారని తెలియజేసి, రోజూ అంగన్‌వాడి కేంద్రానికి రావాలని సూచించారు. సిబ్బందికి అవసరమైన జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి, అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించబడుతూ ఎప్పటికప్పుడు ఉండాలని ఆదేశించారు.



## గ్రామ వికాసమే లక్ష్యంగా వార్డు సభ్యులు పనిచేయాలి: ఎంపీడీవో వంశీధర్

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 జనంసాక్షి:** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని మాడుగులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ అన్నారు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనంలో గత ఐదు రోజులుగా ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు నిర్వహించిన మొదటి బ్యాచ్ జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ ముఖ్యమైన. బాధ్యతాయుతమైన పాలన వార్డు సభ్యులు తమ వార్డు పరిధిలోని సమస్యలను గుర్తించి, గ్రామ సభల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు ప్రభుత్వ నిధులను పారదర్శకంగా, గ్రామాభివృద్ధికి ఎలా వినియోగించాలో వివరించారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.? పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం వల్ల గ్రామ పరిపాలనలో చురుకైన పాత్ర పోషించవచ్చని ఆయన తెలిపారు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ ముగింపు కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీ ఓ సంగీత, పంచాయతీ కార్యదర్శులు,శిక్షకులు మొదటి బ్యాచ్‌కు చెందిన వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు అభినందనలు తెలియజేశారు.





## నిరుద్యోగ యువత పట్టుదలతో వ్యాపారాలను ప్రారంభించాలి

### ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 20(జనంసాక్షి)**
నిరుద్యోగ యువత పట్టుదలతో చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా ఎదగడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ ఆకాంక్షించారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎం.వి. హెయిర్ స్టూడియో'ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.వి. హెయిర్ స్టూడియో యజమానిని అభినందించి ప్రోత్సాహకంగా 25 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ ఫౌండేషన్ ద్వారా సామాజిక బాధ్యతలో భాగంగా యువతకు, పేదలకు నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించడం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యతో పాటు, వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అందరికి లభించినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. స్వయం ఉపాధి కోసం కష్టపడే వారికి తమ వంతు సాయాన్ని ఎప్పుడూ అందిస్తూనే ఉంటామని తెలిపారు.

## గ్రామ అభివృద్దే మా లక్ష్యం : సర్పంచ్ మాదాసు వెంకన్న

**నూతనకల్ ఫిబ్రవరి 20( జనంసాక్షి)**
మండల పరిధిలోని లింగంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు గ్రామ అభివృద్దే మా లక్ష్యం అని సర్పంచ్ మాదాసు వెంకన్న అన్నారు ముందస్తు ప్రణాళికలలో భాగంగా రాబోయే వేసవి కాలంలో వచ్చే నీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించడానికి పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని బోరు మోటర్లను రిపేరు చేసి బోర్లు నడిపించాలని పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా వీధులలో, రోడ్లపై ఎలాంటి చెత్త మట్టి లేకుండా క్లీన్ చేయాలని, కరెంటు స్తంభాలకు ఎల్ఈడి బల్బులు లేని దగ్గర వేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు గ్రామంలో జరుగుతున్న నర్సరీ బ్యాగు ఫిల్లింగ్ వేగవంతం చేయాలని,ఉపాధి కూలీలకు ఎక్కువ పనులు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారింగుల శేఖర్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు, కారోబార్ హరిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నేటి యువతకు చత్రపతి శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

### ఇ.ఎల్.వి.భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 20(జనంసాక్షి)**
చత్రపతి శివాజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీల పట్ల గౌరవం, ధర్మం పట్ల నిబద్ధత,నిరుపేదల సంక్షేమం కోరుకునే ఆయన గుణాలను నేటి యువత జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువత చేడు వ్యసనాలకు దూరంగ ఉండి శివాజీ వంటి గొప్ప మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని, విద్య , నైపుణ్యాల వైపు అడుగులు వేయాలన్నారు.

## సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ? నవ సమ సమాజాన్ని సాపిద్దాం..!

### డాక్టర్ భాషా చౌహన్,జాతీయ అవార్డు గ్రహీత

**దేవరకొండ, ఫిబ్రవరి 20(జనంసాక్షి)**
ప్రతి ఒక్కరూ సమాజ ధర్మ పరిరక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ కృషిని ఆదర్శగా తీసుకోవాలని జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ భాషా చౌహన్ తెలిపారు. బంజారా ధర్మ పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సిఎఫ్సి సెంటర్ శుక్రవారం విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బోగ్ బండారు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కరాచారి, హనుమాన్ సింగ్, శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అల్లిపురం టూ అమెరికా వరకు
# ఒక తెలుగోడి ప్రయాణం





**ఖమ్మం, జనవరి 20 (జనంసాక్షి)**

ఖమ్మం జిల్లా అల్లిపురం గ్రామం నుంచి అమెరికా వరకు ఒక కుటుంబ విలువల విజయగాథఖమ్మం జిల్లా అల్లిపురం గ్రామంలోని పల్లె వాతావరణం, పాత ఇల్లు, ఆవరణలో తాతయ్య నాటిన మొక్కలు, పుస్తకాల సువాసనతో నిండిన ఆ ఇంటి జ్ఞాపకాలు? అక్కడే ప్రారంభమైంది ఈ హృదయాన్ని హత్తుకునే విజయగాథ. రిటైర్డ్ హెడ్‌మాస్టర్లు రావూరి నాగేశ్వరరావు, వేదకుమారి దంపతులు జీవితాంతం విద్యార్థులకు అక్షరాల విలువను నేర్పారు. ఆయనకు అండగా నిలిచిన జీవిత భాగస్వామి వేదకుమారి ప్రేమ, సంస్కారం, కుటుంబ బంధాల పరిమళాన్ని ఇంటి ప్రతి మూలలో నింపారు. ఆ ఇంటి ముద్దుబిడ్డలలో ఒకడు ? వారి మనవడు నివేధ్ రావూరి. కాలం మారింది. కుటుంబం వేల కిలోమీటర్ల దూరంలో అమెరికా నేలపై కొత్త జీవితం మొదలుపెట్టింది. నివేధ్ తల్లిదండ్రులు సతీష్ రావూరి, శిల్ప రావూరి ఇద్దరూ అష్ట్రతిఇ‌జీణనీ నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా తమ ప్రతిభతో నిలదొక్కుకున్నారు. ఎంత దూరం వెళ్లినా, అల్లిపురం జ్ఞాపకాలు, తల్లిదండ్రుల బోధనలు, కుటుంబ విలువలు మాత్రం వారితోనే కొనసాగాయి. ప్రస్తుతం 12 ఏళ్ల నివేధ్ ౯ాఇ‌ష్ట్రజీబీఎఎబీతీణ లో చదువుకుంటూ, తన వయసుకి మించిన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నాడు. 2025 సంవత్సరానికి గాను "నేషనల్ యూత్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్" అవార్డును అందుకుని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.

ఈ విజయం ఒక్కసారిగా రాలేదు. ఒవఎనీనిజీటవ ఆజీఎ కార్యక్రమంలో భాగంగా నివేధ్ ఒక చిన్న లెమన్‌డే స్టాల్‌ను ప్రారంభించాడు. మొదట అది సాధారణ ప్రయత్నంలా కనిపించినా, ప్రతి గ్లాస్ లెమన్‌డే వెనుక అతని కష్టపాటు, పట్టుదల, కుటుంబం నేర్పిన విలువలు దాగి ఉన్నాయి. స్టాల్ ముందు చిరునవ్వుతో కస్టమర్లను ఆహ్వానించిన ప్రతిసారి, "ఏ పని చేసినా నిబద్ధతతో చేయాలి" అనే తాతయ్య బోధనలు అతని మనసులో మార్మోగేవి.నాయనమ్మ ఆశీస్సులు అతనికి ధైర్యం ఇచ్చాయి. తల్లిదండ్రులు ప్రతి అడుగులో మార్గదర్శకులయ్యారు. లక్ష్యాలు ఎలా నిర్దేశించుకోవాలి, సంపాదనను ఎలా నిర్వహించాలి, సమాజానికి ఎలా తిరిగి ఇవ్వాలి అనే పాఠాలను నేర్పారు. ఒక చిన్న వ్యాపారం ద్వారా నివేధ్ నేర్చుకున్నది కేవలం లాభనష్టాల లెక్కలు కాదు ? బాధ్యత, నాయకత్వం, సేవాభావం.

"12 ఏళ్ల వయసులోనే పిల్లలు కూడా సమాజంపై మంచి ప్రభావం చూపగలరని నేను నేర్చుకున్నాను," అని నివేధ్ వినమ్రంగా చెప్పిన మాటలు కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందభాష్పాలు తెప్పించాయి.

ఈ అవార్డు నివేధ్‌కే కాదు ? రావూరి నాగేశ్వరరావు బోధనలకు గౌరవం. వేదకుమారి ఆశీస్సులకు ఫలితం. సతీష్, శిల్ప రావూరి కష్టానికి ప్రతిఫలం. అల్లిపురం గ్రామానికి గర్వకారణం.ఒక చిన్న పల్లె నుంచి అమెరికా వరకు సాగిన ఈ ప్రయాణం మనకు చెప్పేది ఒక్కటే ? మట్టిలో నాటిన విలువలు ఎక్కడ నాటినా మొలకెత్తుతాయి. అల్లిపురం ఈరోజు గర్వంగా ఉంది? ఎందుకంటే అక్కడి ఇంటి ముద్దుబిడ్డ అమెరికా నేలపై తన ప్రతిభతో వెలుగొందుతూ, తన కుటుంబం పేరుతో పాటు తన పల్లె గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాడు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు తొలగింపు



**జనంసాక్షి / పెద్దవూర**

పెద్దవూర మండల పరిధిలోని నాయనవాని కుంట గ్రామ సర్పంచ్ రమావత్ వినోద్ కుమార్ నాయనా కుంట స్టేజి దగ్గర నుండి నాయన వాణి కుంట తండా వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతూ గ్రామంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కాకుండా గ్రామంలోని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నడి నీలావతి నాగరాజు,వార్డ్ మెంబెర్ రవి నాయక్,పులి రామారావు చీమట వెంకటేశ్వర్లు, కొట్టే సత్యనారి,రామావత్ దేవుసింగ్,సీతారాం,వినాయక్,జానీకరామ్, రాంబాబు, నాగరాజు, శివరాజు, నాగరాజు,నాగు రవీందర్,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విజె సాయి కెమికల్ కంపెనీలో అగ్నిప్రమాదం

### సీనియర్ కెమిస్ట్ మృతి







**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలోని విజె సాయి రసాయన కంపెనీలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సీనియర్ కెమిస్ట్ దార పవన్ (36) మృతి చెందాడు. డిఎస్పీ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ట్రోలిన్ రసాయనం ఉన్న డ్రమ్ములో ఎర్తింగ్ లేకుండా డిప్పింగ్ రాడ్‌తో లెవెల్ చెక్ చేస్తుండగా స్పార్క్ ఏర్పడి ఒక్కసారిగా డ్రం పేలింది. పక్కనున్న ఇతర రసాయన డ్రమ్ములకు మంటలు వ్యాపించి యూనిట్ మొత్తం అగ్నికి ఆహుతైంది. మంటల్లో చిక్కుకున్న పవన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామ వాసి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆర్డీఓ శేఖర్ రెడ్డి, డిఎస్పీ, డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, సిఐ రాములు, ఎస్సై భాస్కర్ రెడ్డి తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడి భార్య సౌజన్య సంఘటన స్థలానికి చేరుకుని విలపించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు కంపెనీ ఎదుట ఆందోళన చేపట్టారు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌గా తడక వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో నూతన చైర్మన్‌గా తడక వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్‌గా కొయ్యడ రజిని శ్రీనివాస్, పలు వార్డుల కౌన్సిలర్లు కూడా తమ బాధ్యతలను చేపట్టారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి అవసరమైన మౌలిక వసతులు, ప్రజల సహకారంతో పోచంపల్లిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని తెలిపారు.చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల అంచనాలకు అనుగుణంగా పారదర్శకంగా పనిచేస్తామని, ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ వైస్ కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు తడక రమేష్, గునిగంటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వయసు చిన్నదే కాని
## మెజారిటీ పెద్దది..!



ప్రజా సేవ కోసం వయసుతో సంబంధం లేకుండా మున్సిపల్ ఎన్నికల్లో అతి చిన్న వయసులోనే పోటీ చేసి, అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో 26 ఏళ్ళ హన్మంతు సాయి చంద్ర గౌడ్ ఎల్.ఎల్.బి పూర్తి చేసి మానవసేవే మాధవసేవ అని మదర్ థెరిసాను స్ఫూర్తిగా తీసుకొని,విద్యార్థి దశ నుంచే పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో,7వ వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 627 ఓట్లతో మున్సిపాలిటీలోనే అత్యధిక మెజారిటీతో అతి పిన్న వయసున్న కౌన్సిలర్‌గా ఎన్నికై ప్రశంసలు అందుకుంటున్నారు. అతి చిన్న వయసులోనే ప్రజాప్రతినిధిగా ఎన్నికైన హన్మంతు సాయి చంద్ర గౌడ్ తన గెలుపునకు సహకరించిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**జనం సాక్షి , దేవరకొండ**

# ఇంటర్నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో జీనియస్ విద్యార్థుల సత్తా

## 152 మందిలో 24 మందికి బంగారు పతకాలు పట్టణానికి గర్వకారణం



**భువనగిరి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని జీనియస్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. డిసెంబర్ 11, 2025న నిర్వహించిన ఈ పరీక్షల్లో పాఠశాలకు చెందిన 152 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జనవరి 12, 2026న ప్రకటించిన ఫలితాల్లో వివిధ తరగతులకు చెందిన 24 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాలు గెలుచుకోవడం విశేషం. ఈ విజయాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోటీ నిర్వహణ సంస్థ అందజేసిన బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాల్ బి. స్వర్ణలతకు అందజేసి విజేతలను అభినందించారు. విద్యార్థుల విజయంతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలతో కూడిన శ్రమ, ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఆత్మవిశ్వాసంతో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల యాజమాన్యం విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

## హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా, ఫిబ్రవరి 20 జనం సాక్షి:**
పీఆర్టీయూ టీ ఎస్ అనుముల, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, నిడమానూరు మండల శాఖల ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మరియు వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ గ్రామీణ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు విస్తృత నిధులు కేటాయిస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందజేస్తోందని చెప్పారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని, ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సృజనాత్మకతతో బోధన నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అనుముల మండల అధ్యక్షుడు చెన్ను వెంకటరెడ్డి స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము, చల్మారెడ్డిగూడెం పాఠశాల సముదాయం చైర్మన్ ముదుసు ప్రకాశ్ తదితర రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత

# లక్షాదికి ఘన సన్మానం

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధిని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ఆర్యవైశ్య మహిళకు అవకాశం రావడం చాలా సంతోషకరమని అన్నారు. వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. వాసవి క్లబ్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారం అందించాలని అన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ సింగిరికొండ రవీందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, బజ్జూరి శ్రీనివాస్ , జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్తా, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడులో 'గాలి జంగయ్య ఫంక్షన్ హాల్' ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**గుర్రంపోడు: ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ నూతనంగా ఏర్పాటుచేసిన గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ ను శుక్రవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్రంపోడు మండల కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఫంక్షన్ హాల్ ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, మండలంలోని ప్రజలు వివాహాది శుభకార్యాలకు అత్యాధునిక వసతులు కలిగిన గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గాలి రవికుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు, మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలియా మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

## మున్సిపల్ చైర్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా జనంసాక్షి ఫిబ్రవరి 20:** హాలియా మున్సిపాలిటీ అందరు సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల్ చంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆలియా మున్సిపాలిటీ కార్యాలయంలో పాలకమండలి ప్రమాణ స్వీకారం అనంతరం. మాట్లాడుతూ పాలకమండలి సభ్యుల సహకారంతో హాలియా మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దునందుకు సహకరించాలని కోరారు. హాలియాలో డ్రైనేజీ రోడ్లు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు అనంతరం పలువురు పాలక మండల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలియా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీద ళ్ళ లింగయ్య. సాయిబాబా గుడి చైర్మన్ తేలపూర్ శేఖర్. కిరాణం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వీరమళ్ళ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అభ్యర్థులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

- ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్
- బంగారిగడ్డలోని శ్రీ సంతోషిమాత దేవాలయాన్ని అభివృద్ధికి చేస్తా
- 100 పడకల హాస్పిటల్ ను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి
- చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల కోసం పోరాటానికి సిద్ధం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులకు తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో పలువురు కౌన్సిలర్ అభ్యర్థులకు గెలిచి వస్తే వార్డు అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తానని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో అండగా ఉంటానని తెలిపారు. అందులో భాగంగా పట్టణ కేంద్రంలోని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ–దాస్ కు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డలో కాలనీలో అసంపూర్తిగా ఉన్న శ్రీ సంతోషిమాత దేవాలయాన్ని సందర్శించి నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దేవాలయంలోని మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఆలయ గర్భగుడిలో టైల్స్, గ్రానైట్ ఫ్లోరింగ్, చుట్టూ గ్రిల్స్, బోరుబావికి మోటారు వంటి మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. చౌటుప్పల్‌లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని వెంటనే పూర్తి చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందేలా చూడాలని రాబోయే కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు గళమెత్తాలని పిలుపునిచ్చారు. పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటంలో తాను స్వయంగా పాల్గొంటానని స్పష్టం చేశారు. విద్య, వైద్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మున్సిపాలిటీ లో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం దేవాలయ చైర్మన్, మాజీ ఎంపీపీ చిక్కా నరసింహ నేత ఆధ్వర్యంలో భాస్కర్‌ను శాలువాతో సన్మానించారు.

# బేటి బచావో - బేటి పడావో పై అవగాహన కల్పించిన సిడిపిఓ



**దేవరకొండ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో, ఏకాగ్రతతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమవుతుందని, భయం వీడితే విజయం సొంతం అవుతుందని దేవరకొండ సీడీపీఓ చంద్రకళ తెలిపారు. మండల పరిధిలోని ముదిగొండ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బేటిబచావో – బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ బాలికలరక్షణ, బాలికల విద్య ప్రాముఖ్యత, డిజిటల్ సురక్షితతపై అవగాహన కల్పించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదని, తల్లిదండ్రులు ఆడ, మగ అని తేడా లేకుండా చిన్నప్పటి నుంచి సమానంగా పెంచాలని, సామాజిక మార్పు ఇంటి నుండే రావాలని, బాలికలు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. వ్యాసరచన పోటీ నిర్వహించి విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సూపర్వైజర్ డి చిట్టెమ్మ, హెచ్ ఎం హనుమ కుమారి, విద్యార్థినీలు సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం వచ్చే బడ్జెట్లో బీసీలకు అధిక నిధులు కేటాయించాలి : బంటు



**జనంసాక్షి మిర్యాలగూడ. ( ఫిబ్రవరి 21):**
వచ్చే బడ్జెట్ లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. మిర్యాలగూడ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోస్థానిక మిర్యాలగూడ సాగర్ రోడ్ గల మహాత్మ జ్యోతిబాపూలే గారి విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి రాగానే ప్రతి ఆర్థిక సంవత్సరానికి బీసీలకు బడ్జెట్ ను 20 వేల కోట్లుకు పెంచుతామని, మహాత్మ జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీ కులవృత్తుల ఉపాధి కోసం బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిందని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కామారెడ్డి హామీని అమలు చేయడం లేదని ఆయన అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా బీసీ సబ్ ప్లాన్ తెచ్చి బీసీలను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య రజక, లవన్ కుమార్ వెంకటేష్ సుదర్శన్ రవి అశోక్ బాలు సందీప్ సంతులాల్ ధర్మయ్య కిషన్ రాజేష్ మహేష్ రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

## అధునాతన టెక్నాలజీతో నిర్మించిన ఎస్ కన్వెన్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధి సాగరోడ్డులో దోనియాల మాజీ సర్పంచ్ అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్ స్వతహాగా ఏర్పాటు చేసిన వివాహాది, అన్ని రకాల శుభకార్యాలకు, సమావేశాలకు సువిశాల ఆహ్లాదకర ప్రదేశం, నూతన పార్కింగ్ విధానం, సుమారు 500 మందికి సరిపోయే సామర్థ్యం కలిగిన సెంట్రల్ ఏసీ హాల్ తో అధునాతన టెక్నాలజీతో నిర్మించిన ఎస్ కన్వెషన్ హాల్ ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ తో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రిబ్బన్ కట్ చేసి నూతన ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రం వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడం శుభ సూచకం అని అన్నారు. ఎస్ కన్వెన్షన్ హాల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు ఎస్ కన్వెన్షన్ హాల్ అధినేత అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

### ఈ భవనం మహిళా సంఘాల బలోపేతానికి పునాది

### తిరుగండ్లపల్లి సర్పంచ్ పందుల లక్ష్మమ్మ జంగయ్య గౌడ్

**మర్రిగూడ, ఫిబ్రవరి 20(జనం సాక్షి)**
మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించి తిరుగండ్లపల్లి సర్పంచ్ పందుల లక్ష్మమ్మ జంగయ్య గౌడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామిడి భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగమణి,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**జనంసాక్షి మిర్యాలగూడ ( ఫిబ్రవరి 21):**
సీఎం సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు ఈరోజు ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిది నుండి మంజూరైన 14 లక్షల 71000 ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,రమావత్ రవికుమార్ నాయక్,చల్ల కోటేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జలీల్,కృష్ణ నాయక్,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల ఆరాధ్య దైవం - సంత్ సేవాలాల్ మహారాజ్

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్లో భోగ్ బండార్ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ,స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరి వెంట గిరిజన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జనం సాక్షి , దేవరకొండ

## ఉద్యమకారుల ఆకాంక్షల నెరవేచ్చేందుకు సబ్ కమిటీ వేయడం పట్ల హర్షం



**వలిగొండ మండలం ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
ఉద్యమకారుల చిరకాల ఆకాంక్ష నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉద్యమకారులను గుర్తించేందుకు ఈ నెలలోనే సబ్ కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. ఉద్యమకారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఉద్యమకారుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ఉద్యమకారుల తరఫున ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ తో కార్మికులకు కష్టాలు, కార్పొరేట్ లకు పండగ

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్

**భువనగిరి, ఫిబ్రవరి 20(జనం సాక్షి)**
2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ కార్మిక వర్గాలకు తీవ్ర అన్యాయం చేసేదిగా, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేదిగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ విమర్శించారు. శుక్రవారం రోజున సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లికార్జున్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 53 లక్షల 47 వేల 315 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికీ కార్మికులకు కేటాయించింది శూన్యం అన్నారు. బడ్జెట్లో ఉద్యోగ హామీ, అసంఘటిత రంగ కార్మికులు,కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి తగిన కేటాయింపులు చేయలేదన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్ ,గొరిగె సోములు, పైళ్ల గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, చెక్క రమేష్,జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, గంధమల్ల మాతయ్య, బత్తుల దాసు,పోతరాజు జహంగీర్, తూటి వెంకటేష్, శ్రీరాములు, కసగోని లలిత, బుర్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా యాప్ రద్దు చెయ్యండి

### బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ



**చౌటుప్పల్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
యూరియా యాప్ రద్దుచేసి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు లేదా రైతు మిత్ర సంఘాల ద్వారా యూరియా నేరుగా రైతులకు అదే విధంగా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు కృష్ణ డిమాండ్ చేశారు. ఈ యాప్ వల్ల రైతులకు చాలా అవస్థలు పడుతున్నారనీ, వరి నాట్లు వేసి రెండు నెలలు గడిచిన యూరియా దొరకకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు ఇంటర్నెట్ సమస్య ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు లింకు సమస్య పాస్ బుక్ నెంబరు ఆ యాప్ డౌన్లోడ్ చేసి అందులో ఎంట్రీ చేయడం రైతులకు ఇబ్బంది కలిగించే అంశాలని,రైతులకు యూరియా అందించే విషయంలో ఆన్లైన్ బంద్ చేసి ఆఫ్లైన్లోని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ యాప్ మొత్తం కూడా యూరియా రైతులకు సక్రమంగా అందించే విధంగా లేదని యాప్ ఆపేసి రైతులకు నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు మేలు కలిగించే విధంగా యూరియా మొత్తం బ్లాక్ మార్కెట్కు తరలించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సిగ్గుచేటు అని అసలు చాలా గ్రామాల్లో ఇంకా సిగ్నల్ వస్తే సరిగ్గా లేదని అటువంటి గ్రామాల్లో రైతులు ఏ రకంగా యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ఆన్లైన్ లో బుక్ చేసుకుంటారని ప్రశ్నించారు .వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభం వైపు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వాలు చర్యలు ఉన్నాయని తక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.